క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

డోన్ : పట్టణానికి చెందిన వడ్డె హనుమదాస్ కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.1.50లక్షల చెక్కును బుధవారం రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికె హరికిషన్ అందజేశారు. వడ్డె హనుమదాస్ బ్రెయిన్ స్ట్రోక్ మూలంగా ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకొని రావడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఈ మొత్తం మంజూరైంది. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఇన్‌చార్జ్ రాజేంద్రనాథ్‌రెడ్డి, అధ్యక్షుడు కురుకుంద హరి, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్‌లు పాల్గొన్నారు.

జోరుగా కంది పంట కోతలు


కంది పంటను హార్వెస్టు మిషన్‌తో తొలగిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: మండలంలోని కందిపంట కోతలు జోరుగా సాగుతున్నాయి. ముద్దవరం, ముసలాయిచెర్వు, గూటుపల్లె, ఎం.పేండేకల్లు, ఆర్ కొత్తపల్లె, ఆర్‌ఎస్ రంగాపురం, నాగమ్మకుంట, కనుమకింది కొట్టాల, గోరుమానుకొండ, బేతంచెర్ల గ్రామాల్లో దాదాపు 9వేల హెక్టార్లు కందిపంట సాగయ్యింది. పంట కోతకు రావడంతో పనులు ఊపందుకున్నాయి. కొందరు రైతులు వ్యవసాయ కూలీలతో తొలగిస్తుండగా మరికొందరు హార్వెస్టు మిషన్‌తో కంది పంట తొలగింపు పనులు చేపట్టారు.

వృద్ధులకు వాకర్‌ల అందజేత

డోన్ టౌన్ : స్థానిక వైఎస్ నగర్‌లోని వృద్ధాశ్రమంలో నడవలేని వృద్ధులు మహాబూబీబీ, నాగరత్నమ్మకు బుధవారం కొండపేటకు చెందిన ఖాజా మెహిద్దీన్, అమర్‌నాథ్ వాకర్, వాకింగ్ స్టిక్‌లను అందజేశారు. కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు మధు, భాస్కర్, రాజా హర్షవర్ధన్, వాసుదేవుడు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి సర్వే ప్రారంభం

డోన్ రూరల్ : మండల పరిధిలోని కొత్త బురుజు పీహెచ్‌సీ పరిధిలోని యు.కొత్తపల్లి గ్రామంలో బుధవారం కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే సర్వే కార్యక్రమాన్ని డాక్టర్ రాం భూపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటికీ తిరిగి కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలు సేకరించాలన్నారు. ఎవరికైనా కుష్టువ్యాధి లక్షణాలు ఉన్నట్లు అనుమానం వస్తే ఆసుపత్రికి తీసుకురావాలని సూచించారు. సంబంధిత వ్యక్తికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేస్తారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, హెల్త్ సూపర్ వైజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మండల పూజ


అయ్యప్పస్వామికి పూజలు చేస్తున్న మాలధారులు

ప్యాపిలి: స్థానిక హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం 37వ మండల పూజా మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రాజా నారాయణ మూర్తి, గురుస్వాములు సుధాకర్‌నాయుడు, లక్ష్మీరంగయ్య, నాగేంద్ర, కిరణ్, శ్రీను, గండి కోట రామాంజనేయులు ఆధ్వర్యంలో పూజా మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులు అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం, సహస్రనామ పుష్పార్చనలు, మహామంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తికి గ్రామోత్సవం నిర్వహించారు.

డంకేష్ మృతి వైఎస్సార్‌సీపీకి తీరని లోటు

డోన్: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు డంకేష్ అకాల మృతి తీరనిలోటు అని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని మంత్రి పీఏ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. డంకేష్ హైదరాబాద్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు డంకేష్ మృత దేహానికి మంత్రి పీఏతో పాటు ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్‌హుసేన్, వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ అధ్యక్షులు మల్లెంపల్లె రామచంద్రుడు, కురుకుంద హరి, యువజన విభాగం అధ్యక్షులు దొరపల్లె చిరంజీవి, ఆర్‌ఈ రాజవర్ధన్, కౌన్సిలర్ దినేష్‌గౌడ్, నాయకులు మన్మోహన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, మేడా రఘు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రోడ్లు బాగాయే.. ప్రయాణం సులువాయే !

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆకుమల్ల రోడ్లకు మహర్దశ
- రూ.9 కోట్లతో బనగానపల్లె వరకు బీటీ రోడ్డు
- రూ.1.76 కోట్లతో సుంకేసు వరకు బీటీ రోడు
- రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు
- హర్షం వ్యక్త చేస్తున్న ప్రజలు


ఆకుమల్ల నుంచి బనగానపల్లెకు నూతనంగా నిర్మించిన తారురోడ్డు


ఆకుమల్ల నుంచి సుంకేసుల వరకు నూతనంగా నిర్మంచిన తారురోడ్డు




ఆకుమల్లలో నిర్మించిన సీసీ రోడ్డు

సంజామల: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తుంది. పేదలకు సంక్షేమ ఫలాలను నేరుగా అందజేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యేకించి ఏళ్లతరబడి కనీసం మరమ్మతులకు నోచుకోని రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో ఆకుమల్ల సచివాలయ పరిధిలోని రోడ్లుకు మహర్దశ పట్టింది. గతంలో ఆకుమల్లతోపాటు ఇతర గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉండేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రోడ్లను బాగు చేయడంతో తళతళలాడుతున్నాయి. రోడ్లు బాగాయే... ప్రయాణం సులువాయే అంటూ ప్రజలు, వాహన చోదకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో ఆకుమల్లకు నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులకు నిధులు మంజూరు చేయించారు. ఆకుమల్ల నుంచి అవుకు మండలం శివవరం, బనగానపల్లె మండలం తమడపల్లె మీదుగా బనగానపల్లెకు చేరుకొనే రోడ్డు చాలా ఇబ్బందికరంగా ఉండేది. రూ.9 కోట్లతో 18 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. నేడు రోడ్డు కళకళలాడుతుంది. అలాగే రూ.1.76 కోట్లతో ఆకుమల్ల నుంచి సుంకేసుల, చనుగొండ్ల రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. అలాగే దాదాపు రూ. 30 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించారు. రాకపోకలు సాఫీగా సాగుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కళకళలాడుతున్న బనగానపల్లె రోడ్డు

ఆకుమల్ల– బనగానపల్లె డైరెక్ట్ రోడ్డు కళకళలాడుతుంది. ఆకుమల్ల నుంచి శివవరం మీదుగా బనగానపల్లె రోడ్డు ఉంది అని వినేవాళ్లు తప్పా వెళ్లేవారు కాదు. అంత అధ్వానంగా మారిందా రోడ్డు. ఆకుమల్ల సమీప గ్రామాల ప్రజలు బనగానపల్లెకు వెళ్లాంటే కోవెలకుంట్ల లేదా.. అవుకు మీదుగా వెళ్లాల్సిందే. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల దృష్టికి ఆయా గ్రామాల ప్రజలు సమస్యను విన్నవించినా స్పందన లేదు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డు వేయించారు. ఆయా గ్రామాల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అయ్యింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ప్రయాణం సాఫీగా సాగుతుంది



మాది అవుకు మండలం సుంకేసుల గ్రామం. నేను ట్రాక్టర్ డ్రైవర్. నాకు సొంత ట్రాక్టర్ ఉంది. ట్రాక్టరే జీవనధారం. నేను ఎక్కువగా నాపరాళ్లను ఇతర గ్రామాలకు సరఫరా చేస్తుంటా. కోవెలకుంట్ల, ఆళ్లగడ్డకు ట్రాక్టర్ లోడ్‌తో ఆకుమల్ల మీదగానే వెళ్లాలి. అయితే మా గ్రామం సుంకేసుల నుంచి ఆకుమల్లకు దాదాపు 5 కిలోమీటర్లు ఉంది. ఈ ఐదు కిలోమీటర్లు ప్రయాణానికి దాదాపు 30 నిమిషాలు సమయం పట్టేది. ట్రాక్టర్ రిపేర్లు ఎక్కువగా అయ్యేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రోడ్డు పూర్తి చేశారు. ఇప్పుడు ప్రయాణం సాఫీగా సాగుతుంది. చాలా సంతోషంగా ఉంది.

– శివరాం, సుంకేసుల గ్రామం

పల్లె రోడ్డు వేస్తారని ఊహించలేదు



ఆకుమల్ల నుంచి శివవరం మీదుగా బనగానపల్లెకు రోడ్డు వేస్తారని ఊహించలేదు. దాదాపు రూ.11 కోట్లు ఖర్చు చేసి తారురోడ్డు వేయడం చాలా సంతోషంగా ఉంది. రోడ్డు పడక ముందు బనగానపల్లె పోవాలంటే కోవెలకుంట్ల నుంచి వెళ్లాల్సి ఉండేది. దాదాపు 32 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉండేది. అవుకు నుంచి వెళ్లినా 30 కిలోమీటర్ల ప్రయాణించాల్సిందే. ఇప్పుడు శివవరం మీదుగా బనగానపల్లెకు రోడ్డు వేయడం ద్వారా కేవలం 18 కిలోమీటర్లు ప్రయాణిస్తున్నాం. డబ్బు, సమయం ఆదా అవుతుంది. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.

– రహంతుల్ల, ఆకుమల్ల గ్రామం

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు....



గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. ప్రత్యేకించి రోడ్లు అభివృద్ధి చేయడం ఎంతో సంతృప్తిగా ఉంది. గుంతలమయమైన రోడ్లను మెరుసేలా చేశాం. గ్రామంలోనూ ప్రాధాన్యత మేరకు సీసీ రోడ్లు నిర్మిస్తున్నాం. గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే కాటసానికి కృతజ్ఞతలు.

– నూలి చిన్న వెంకటయ్య, సర్పంచ్ ఆకుమల్ల గ్రామం.

నేడు ఆల్వకొండకు ఎమ్మెల్యే కాటసాని రాక

సంజామల: మండల పరిధిలోని ఆల్వకొండ గ్రామానికి గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గడప గడప మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లును ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అభిమానులు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

శివవరానికి ఎమ్మెల్యే కాటసాని రాక

అవుకు: మండల పరిధిలోని శివవరం గ్రామానికి గురువారం ఎమ్మెల్యే రానున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : మండలంలోని దేవరబండ సబ్ స్టేషన్ పరిధిలోని ఏనుగుమర్రి, దేవరబండ 24 పవర్ ఫీడర్ల కింద వాటర్ వర్క్స్ పనులు జరుగుతున్నందున గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ నాగేశ్వరరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని కొత్తకోట, దేవరబండ, ఏనుగుమర్రి, నక్కలవాగుపల్లె గ్రామాలకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు కరెంటు ఉండదన్నారు. వ్యవసాయానికి త్రీఫేస్ కరెంటు ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా చేస్తామని వివరించారు.

నాటుసారా విక్రేత అరెస్టు

డోన్ టౌన్ : పట్టణంలోని కోట్ల సుజాతమ్మ నగర్‌లో నాటు సారా విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు దాడి చేసి ఈడిగ కృష్ణ కిషోర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ ఎస్‌ఐ శరత్ కుమార్ రెడ్డి బుధవారం తెలిపారు. నిందితుడి నుంచి 13 లీటర్ల నాటు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఈ మేరకు కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

చురుగ్గా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు


సెంట్రల్ లైటింగ్‌కు స్తంభాలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయి. పట్టణంలోని ముదిగేడు చౌరస్తా నుంచి జమ్మలమడుగు చౌరస్తా వరకు 800 మీటర్ల మేర రూ. 8 కోట్లతో ఇటీవల డివైడర్‌తో కూడిన సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు. ఆర్‌అండ్‌బీ రహదారి కావడంతో డివైడర్ల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ వసతి కల్పిస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో పనులు పూర్తి కానున్నాయి. కోవెలకుంట్ల పట్టణానికి విద్యుత్ కాంతుల శోభ సంతరించుకోనుంది.

డోన్‌లో వరుస దొంగతనాలు!

డోన్ టౌన్ : వరుస దొంగతనాలతో డోన్ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గత వారం రోజుల క్రితం పట్టణ శివార్లలోని సాయినందన్ వెంచర్లో లారీ యజమాని సురేష్‌రెడ్డి, రైల్వే ఉద్యోగి శేఖర్ ఇండ్లలో దొంగతనం సంఘటనలు మరువకముందే మంగళవారం రాత్రి మాకంవీధిలో, బుధవారం ఉదయం చిగురమానుపేటలో మజీద్‌లోకి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ప్రవేశించిన సంఘటనలు సీసీ కెమరాల ద్వారా గుర్తించారు. మాకంవీధిలో మంగళవారం అర్ధరాత్రి ప్రవేశించిన దొంగ కాలనీలో బయట పార్కు చేసిన బైకుల నుంచి పెట్రోల్ కాజేశారు. అలాగే చిగురమానుపేటలో ఉన్న మజీద్ శుభ్రం చేసి నడుంవాల్చగా ఉదయం 9.15 గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించారు. పట్టపగలే మౌజాన్ సాబ్ సెల్ ఫోన్ ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వాపోయాడు.

ఇబ్బందులు కలిగించొద్దు

బనగానపల్లె రూరల్ : విద్యార్థులు ఇబ్బందులు కలిగించొద్దు అని తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి హెచ్ఎం రామకృష్ణకు సూచించారు. స్థానిక పాఠశాలలో మూత్రశాల, మరుగుదొడ్డికి వెళ్లాలంటే అపరిశుభ్రత కారణంగా ఇబ్బంది పడుతున్నామని, మినరల్ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారిందని విద్యార్థులు బుధవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దార్ పాఠశాలను సందర్శించి వసతులపై ఆరా తీశారు. మంచినీటి ట్యాంకు, టాయిలెట్స్ పాటు మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని హెచ్‌ఎంకు సూచించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- పట్టణంతోపాటు ప్రతి గ్రామం అభివృద్ధి బాట
- టీడీపీ నాయకులకు మాత్రం కనపడదు?
- ధ్వజమెత్తిన ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల


బెలుం బైపాస్ రోడ్డుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చిత్రంలో జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: పట్టణాలతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రతిపల్లె అభివృద్ధి బాట పట్టిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలతోపాటు సీసీ రోడ్లుతో కళకళలాడుతున్నా... టీడీపీ నాయకులకు మాత్రం కనిపించడం లేదని ధ్వజమెత్తారు. బుధవారం బెలుం వద్ద రూ.1.25 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. అనంతరం నందిపాడులో రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, రూ.24 లక్షలతో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నందిపాడు గ్రామంలో రూ.1.29 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. టీడీపీ నాయకులు ఎక్కడా అభివృద్ధి జరగడం లేదని విమర్శిస్తున్నారని..కళ్లకు కట్టుకున్న గంతలు తీసి చూస్తే గ్రామాల్లో జరిగిన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎక్కడ చూసినా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్‌క్లీనిక్‌లతో పాటు తారురోడ్లు, తాగునీటి సౌకర్యం, పొలాలకు మట్టి రోడ్ల సౌకర్యం కల్పించామన్నారు. బెలుం వద్ద బైపాస్ రోడ్డు ఏర్పాటుతో చిరకాల సమస్యకు పరిష్కారం చూపుతున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల జాడే లేకుండా పోయిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల రూపంలో లక్షల్లో లబ్ధి చేకూరుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరి సిఫార్సు లేకుండా అర్హత ఉంటే నేరుగా అందిస్తుందని చెప్పారు. టీడీపీ హాయంలో పింఛన్‌లు, రేషన్ కార్డులు కావాలంటే ఎలా మంజూరు చేసేవారో ప్రజలు ఇంకా గుర్తు పెట్టుకున్నారని తెలిపారు. ప్రతి ఇంటికీ మేలు చేస్తున్న మంచి ప్రభుత్వం మళ్లీ రావాలంటే రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, బెలుం ఉప సర్పంచ్ బాచం మహేశ్వరరెడ్డి, నందిపాడు సర్పంచ్ గుర్విరెడ్డి, పీఆర్ డీఈ నాగశ్రీనివాసులు, నాయకులు బాచం వెంకటసుబ్బారెడ్డి, మొలక హుశేని, బాషా, నాగేశ్వరరెడ్డి, కామిని గోపాల్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, ప్రభాకరరెడ్డి, రాఘవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, బాలయ్య, కంబగిరి రాముడు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి


కొచ్చెర్వు ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి


కబడ్డీ పోటీల్లో తలబడుతున్న క్రీడాకారులు


హోరాహోరీగా కబడ్డీ ఆడుతున్న దృశ్యం


వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఏఓ, సర్పంచ్


రసవత్తరంగా సాగుతున్న వాలీబాల్ పోటీలు

డోన్ రూరల్ : సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొచ్చెర్వు గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎంపీపీ ప్రారంభించారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామచంద్రుడు, ఎంపీడీఓ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు గంగాధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బొబ్బల శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి: మండల పరిధిలోని వెంగళాంపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడలను సర్పంచ్ రంగస్వామి, ఈఓఆర్డీ బాలకృష్ణుడు ప్రారంభించారు. కబడ్డీ పోటీల్లో ఓబులదేవరపల్లి జట్టు, క్రికెట్‌లో రంజిత్ రాయల్స్ జట్టు విజయం సాధించాయి. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది మురళీ, భరత్, హరి, రేణుక, హుసేన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను పర్యవేక్షించిన అధికారులు

అలాగే మండల పరిధిలోని 23 సచివాలయాల్లో బుధవారం జరిగిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మండల స్థాయి అధికారులు పర్యవేక్షించారు. ఆయా సచివాలయాల పరిధిలో జరుగుతున్న క్రీడలను ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్, తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, డీటీ మారుతి, ఏపీఎం కృష్ణమూర్తి, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ప్రభాకర్ రెడ్డి, రవి కుమార్ తదితరులు పర్యవేక్షించారు.

అవుకు: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు అవుకు మండలంలో బుధవారం రెండోరోజు కొనసాగాయి. మండల కేంద్రం అవుకు-1, అన్నవరం, రామాపురం-1, సంగపట్నం, చెన్నంపల్లె, కొండమనాయునిపల్లె గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల మైదానాల్లో క్రీడా పోటీలు ఉల్లాసంగా జరిగాయి. క్రీడా పోటీలను నోడల్ అధికారులు తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబు, ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, ఎంఈఓ-1,2 శ్రీధర్ రావు, వెంకటేశ్వర రెడ్డి, ఏఓ వెంకటేశ్వర్లు, ఈఓఆర్‌డి రామకృష్ణవేణి పర్యవేక్షించారు.

డోన్ టౌన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు రెండవ రోజు బుధవారం కొనసాగాయి. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి టాస్ వేసి ఆటలను ప్రారంభించారు. వైఎస్ నగర్, టీచర్స్‌కాలనీ, ఇందిరా నగర్, కొండపేట 1,2,3,4, గాంధీనగర్, పాతపేట, కేవీఎస్ కాలనీ, తారకరామనగర్, కురుకుందు వెంకటనాయుడు కాలనీ, దొరపల్లె, పీపీఆర్ నగర్,శ్రీరాం నగర్ కాలనీ సచివాలయాల పరిధిలో క్రీడా కారులు ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు.

బేతంచెర్ల: మండలంలోని ఆర్‌ఎస్ రంగాపురం, గూటుపల్లె, గోరుమానుకొండ,ఎం, పేండేకల్లు గ్రామాల్లో ఆడుదాం- ఆంధ్రా క్రీడా పోటీలు బుధవారం ఎంపీడీఓ వెంగన్న, ఈఓ ఆర్డీ వెంకట రంగనాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. గోరుమానుకొండలో సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, ఏఓ కిరణ్ కుమార్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. గూటుపల్లెలో సర్పంచ్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి రంగస్వామిలు క్రికెట్, కబడ్డీ, కోకో పోటీలను ప్రారంభించారు.

కోవెలకుంట్ల: మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. బుధవారం కోవెలకుంట్ల, కలుగొట్ల, భీమునిపాడు, సొదరదిన్నె, చిన్నకొప్పెర్ల, రేవనూరు, బిజనవేముల, గుళ్లదూర్తి గ్రామ సచివాలయాల పరిధిలో కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో 3,280 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇందులో 57 క్రికెట్ టీములు, 77 బాడ్మింటన్, 35 కబడ్డీ, 32 వాలీబాల్, 19 ఖోఖో టీంలకు సంబంధించి పోటీలు కొనసాగుతున్నాయి. కోవెలకుంట్లలో బాడ్మింటన్ పోటీలను మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఆయా గ్రామాల్లోని జరిగే పోటీలను ఎంపీడీఓ సయ్యదున్నీసా, ఈఓపీఆర్‌డీ రాధిక, మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ గోపినాథ్, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

డోన్ టౌన్ : ఏపీ ఎస్ఎస్‌డీసీ, ఎస్‌హెచ్‌ఆర్‌ఐ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీ నైస్ కంప్యూటర్ కేంద్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు కంప్యూటర్‌లో రెండు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నైస్ కంప్యూటర్ కేంద్ర నిర్వాహకుడు రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెలికాం సెక్టార్, ఎంస్ ఆఫీస్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. 10వ తరగతి పాసై 35 సంవత్సరాలలోపు వ్యక్తులు అర్హులన్నారు. అభ్యర్థులు శ్రీరామ థియేటర్ ఎదురుగా ఉన్న కార్తికేయ గానుగ ఆయిల్‌పైన ఉన్న నైస్ కంప్యూటర్ కేంద్రంలో దరఖాస్తులు జనవరి 3వ తేదీలోపు అందజేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బేతంచెర్ల: మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామ సమీపాన బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బేతంచెర్ల పట్టణానికి చెందిన మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల మేరకు మహేశ్వర్ రెడ్డి స్కూటిపై నంద్యాల వైపు వెళ్తుండగా బేతంచెర్ల వైపు వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈప్రమాదంలో మహేశ్వర్ రెడ్డి రెండు కాళ్లు, చేతులు విరిగాయి. బాధితుడిని 108 సిబ్బంది ప్రథమ చికిత్స అనంతరం కర్నూలుకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

డోన్ టౌన్ : పట్టణ సమీపంలోని జాతీయ రహదారిపై దొరపల్లె రైల్వే బ్రిడ్జి వద్ద బుధవారం లారీ ఢీ కోనడంతో గ్రామానికి చెందిన నాగరాజుకు గాయాలు అయ్యాయి. గ్రామం నుంచి బైకుపై డోన్‌కు వస్తూ రోడ్డు దాటుతుండగా అనంతపురం నుంచి కర్నూలు వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. స్థానికులు నాగరాజును 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సల అనంతరం కర్నూలకు తీసుకెళ్లారని పట్టణ ఎస్‌ఐ శరత్‌కుమార్ రెడ్డి తెలిపారు.

లూయి పాశ్చర్ జయంతి

డోన్ టౌన్ : రేబిస్ వ్యాధి నివారణ కోసం ఉపయోగించే టీకాను కనుగొన్న శాస్త్రవేత్త లూయిపాశ్చర్ జయంతిని బుధవారం స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డాక్టర్ షుబా షహాస్నేన్, సామాజిక కార్యకర్త మహమ్మద్‌రఫీ, ఆరోగ్య విస్తరణాధికారి సమీహుల్లా, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.